వీధిలో మనిషి

[ఆ వీధిలో రాత్రి బాగా పదిగంటల వేళప్పుడు, వూరిజనం ఎవరిళ్లకు వారు చేరి, వారి వారి పెళ్లాం పిల్లల్ని ముచ్చటగా చూసుకుంటూ, సుష్టుగా భోజనాలు చేసుకుని, మెత్తమెత్తగా పక్కలు సరిచూసుకుని, వెచ్చవెచ్చగా నిద్రపోయే వేళప్పుడు, వెంకటప్పయ్యగారి వీధి అరుగు మెత్తమీద వొళ్లంతా పైపంచ కప్పుకుని, కళ్ళూ చెవులు వీధి వేపుకు నిక్కబెట్టి, బిగదీసుకుని ముడుచుకూర్చున్న ఆ మనిషి ఎవరైందీ, ఆవేళప్పుడు అంత చలిలో అక్కడ ఎందుకు కూచుందీ చూసినవారికి అంతుపట్టటం బహుకష్టం.

ఇంతలో ఎక్కణ్ణుంచో ఓతోక తెగిన చుండు వాయకుల నల్లటి వూరకుక్క డొక్క లెగరేసుకుంటూ, అయింటి యీయింటి మెత్తల్ని వాసన చూసుకుంటూ, గబగబ వెంకటప్పయ్యగారి వీధి అరుగు మెత్తదగ్గరకొచ్చి ఒక్కసారిగా గభిక్కున ఆగిపోయి, అరుగు మెత్తమీద విగ్రహంల్లే కూచున్న ఆ మనిషినిచూసి, వెంటనే గబగబ రెండు మూడుసార్లు ముక్కుపుటాలు ఎగరేస్తూ వాసనచూసి, ఏదో అనుమానం ముక్కుమధ్యన అడ్డంపడినట్టయి భోయ్‌మనరిచింది. కూచున్న మనిషిని పరీక్షగా చూస్తూ ఒంటి మెత్తమ్మీద ఏ భాగాన్నికూడా యింతంటే యింత కదల్నికుండా బిగదీసేసి, తనకేం ప్రమేయం లేనట్లు చల్లగా కళ్లు మూసుకున్నాడా మనిషి. తగిల్న అనుమానం వెంటనే విరగడైనట్టు ఓ చిన్న దగ్గు దగ్గేసి, చివరిసారి అరుగు మెత్తను యింకోసారి దీర్ఘంగా వాసనచూసి గిర్రున తిరిగి ఆ చీకట్లోకి దూకి ఎటుగానో మాయమైంది వూరకుక్క.

అయితే యింటిలోపల వెంకటప్పయ్యకు పక్కవేస్తున్న పెళ్ళాం వెంకాయమ్మ చెవిన వూరకుక్క అరుపు గట్టిగా నాటింది. వెంటనే వెంకాయమ్మ వెంకటప్పయ్యను వెంటబెట్టుకునివచ్చి, వీధితలుపు దభీమని తెరిచి అరుగు మెత్తమీద చూసింది.]

వెంకా: ఇంకేం? నేననుకున్నంత పనీ అయింది.

వెంకట: అసలు నువ్వు అనుకున్న దేవిటీ, జరిగిందేమిటి?

వెంకా: ఇంకా జరిగిందేమంటా రేమండీ. ఇదిగో? ఎవరా అరుగుమీద కూచుందీ? అదేమిటి అట్టా బిగదీసుకుంటున్నాడేం ఆ మనిషీ? కాస్త ముందుకొచ్చి కనుక్కోరేమండీ? అట్లా వెనక వెనకనుంచుని చూస్తారూ?

వెంకట: బాగానే వుంది. అసలు నువ్వు నన్ను ముందుకు పోనిస్తేనా పోనివ్వందా? దారికడ్డంగా నిలబడి ముందో స్తివిగా అన్నీ నువే ఆరా తీస్తుంటివీ.

వెంకా: అరుగుమెత్తమీద ఆ విధంగా ఆ మనిషి దుప్పటి కప్పుకుని నక్కి కూచుంటే ఆరా దీస్తున్నానంటా రేమి

మా. గోఖలే

టండీ? దారే పొయ్యే యీ వూరి జనాన్నందర్నీ ఆరాతీసే ఖర్మం పట్టలా నాకు. వీధిలో మాటకు ముందర పెద్దపెద్ద మాటలు మాట్లాడకండి. ఎవరన్నా వింటే యిట్టే నవ్విపోతారు.

వెంకట: ఎందుకు నవ్విపోరూ? ఆ అరుగుమీద కూచున్న పెద్దమనిషి యింకా నీ ధోరణి వినకుండా వున్నాడంటావా? యింతకూ నువు నాకు అడ్డంలేచి ఆ మనిషిని చూడనిస్తావో లేదో ముందు చెప్పే. తొందరగా లోపలికి వెళ్లి, పడుకుంటా.

వెంకా: అవ్వ...చూశారా, ఆ మనిషి ఎట్టా బిగదీసుకుపోతున్నాడో మనల్ని చూసి? అట్టా చూస్తారు ఇంకా అడగరేం? మరీ మనిషి దగ్గరకంటూ పోక యిక్కణ్ణుంచే కాస్త కనుక్కోండి మీకు పుణ్యం వుంటుంది?

వెంకట: ధన్యుణ్ణాం మీ ఆడవాళ్లతో. ఎందుకు అట్టా లబలబలాడి పోతావూ? వుండు. ఎవరా కూచున్నదీ?

మనిషి: అః...

వెంకా: అః ఏమిటో? అక్కడ ఎందుకు కూచున్నాడో చెప్పమంటే. అ, యీ అంటూ నంగినంగిగా మాట్లాడ్తాడేం?

వెంకట: అసలా మనిషి నోట్లోంచి మాట రానిస్తావంటావా లేక యిహ నువ్వే మాట్లాడ్తూ కూచుంటానంటావా? ఆ కూచున్న మనిషి పొరపాటున ఏ పెద్దమనిషో, ఏ పరమసాధువో గనకైతే యిహ మనకు పుట్టగతులుండవు. లోకోత్తర పురుషులు ఐహికసుఖాల్ని ఆశింపక యీ విధంగా సంచరిస్తారు కూడా.

వెంకా: అయ్యొ. వల్లెత్తు మాట నే నెవర్నీ అన్లేదే. పాపం. ఆయ నెవరో కనుక్కోండీ తొందరగా.

వెంకట: వుండు గాభరా పడకు. ఎవర్నాయనా అక్కడ కూచున్నారూ?

మనిషి: నేనేండి. వూరకనే కూచున్నా.

వెంకా: ఎవడో మాలపక్షల్లే వున్నాడు కాస్త సరీగా కనుక్కోండీ?

వెంకట: అబ్బబ్బ వుండవమ్మా తల్లీ. ఇదిగో, కాస్త గట్టిగా చెప్పు, వినపట్టం లేదూ?

మనిషి: వూరకనే కూకున్నానండీ. కూసేపుండి ఎల్లిపోతా.

వెంకా: ఇంకేం? నేననుకున్నంత పనీ అయింది. వీడెవడో యివాళ మనమీదే పట్టిచ్చాడు. కాస్త ఒకడుగు ముందుకు వేసి వీడెవరో చూడరేమండీ?

వెంకట: ఒకడుగు కాదు, పదడుగులు వేసిచూస్తా, నువు నన్ను స్వేచ్ఛగా వుండనిస్తే. ఇదిగో? మీ దేవూరూ?

వెంకా: వూరూ గోత్రాలూ టండీ అడగటం ఆ పేరేమిటో బయటికి లాగుతే లేలిపొయ్యేదానికి? మీరుండండి. ఇదిగో నీ పేరేమిటీ?

వెంకట: ఎవరూ? పోలాయా?

వెంకా: పోలాయా. ఏ పోలాయండీ?

వెంకట: ఏపోలాయేమిటే. నీకు పోయిన కొద్దీ మతిపోతున్నట్టేవుంది చూస్తే. ఆ కూచున్నది మన ఏనాది పోలాయిగాదుటే.

కేశముల సౌందర్యాభి వృద్ధికి
కాష్మీర్-కుసుం
ఇష్టమైన సూనెలో నానబెట్టుడు
సుగంధ చర్మరక్షణ మలామ్
సాంటలక్స్
దురద, గజ్జలు, కాళ్లు, మొటిమలకు
ప్రేమలీలా
ప్రసిద్ధమైన మైసూర్ ఊదువత్తులు
నంజన్‌గూడు-పండ్లపొడి
ఫ్యాక్టరీ వారి
నమ్మకమైన 60 ఆయుర్వేద ఔషధములు.
ఏజంట్లు : యునైటెడ్ కంపెనీ, 54, బందరువీధి, మద్రాసు-1 బ్రాంచి : గాంధినగర్. విజయవాడ-2

రూపశిఖ
ఫోటో: నాళం కామేశ్వరరావు—రాజమండ్రి.

★ వీధిలో మనిషి ★

కొంతు అదేనని అప్పుడే అనుకున్నా.

వెంకా తున ఏనాది పోలాయా యింకా నయం

వెంకట ఇంకా నయమేమిటి నయం! అనవసరంగా పాడలుగొట్టె చంపేతివి.' పద పద లోపలికి, వెళ్ళి పడుకుందాం

వెంకా (మెల్లిగా) మీకేమన్నా మతి పోతున్నదా ఏమిటి? రాత్రి పదిగంట లప్పుడు వాడు వాళ్ల గూడెంలో పడుకో కుండా అవిఘంగా దుప్పటి కప్పుకుని మూల నక్క కూచుంటే "మీ కు చీమకుట్టినట్టు లేదేం!

వెంకట (మెల్లిగా) అ, నీదంతా మరీ వెర్రి

వెంకా. (మెలిగా) అక్క కొంప గుండాన పడుతుంటే యింకేమన్నావుండా? మీరు లక్ష చెప్పండి. వాడి వాలకం, అ నంగినంగి మాట్లాట్టం,' అ నక్కినక్కి కూచోటం చూస్తూంటేనే నాకు దడపుడు తున్నది అందుట్లో యీ ఏనాదు లు కన్నాలు వేయటానికి ప్రసిద్ధని లోకం కోడయి కూస్తున్నది

వెంకట ఇదిగో పోలాయ్!

పోలాయ్ ఏంటి దొరా?

వెంకా ఇంత రాత్రప్పుడు యిక్కడెందుకు కూచున్నావురా పోలాయ్?

వెంకట: గూడెం పోకుండా యిక్కడెందుకురా కూచున్నావు?

పో: ఎక్కడయితే ఏంలే దొరా, కాసేపు కన్నుమూస్తే చరిపోయె

వెంకా ఇంత చలిలో నువు కన్ను మూయటేం?

వెంకట అప్పుడా యీదురుగాలికూడా సాగుతున్నది ఎందుకురా విశేషంగా గుడిసెకు వెళ్ళి వెచ్చగా పడుకోకా?

వెంకా అవును పూరిగుడిసెల్లో ఎంత వెచ్చగా వుంటేదీ నాకు బాగా తెలుసు. వెళ్లవాయనా, వెళ్లు హాయిగా వెచ్చగా పడుకో

పోలా. అఁ, ఏం లేదులెండి - మొన్న గాలోనకు మా గుడిసె కప్పు కొత్తా లెగిసి పోతేను, యాడయితే ఏంలే యీ అరుగు మీన పండుకుందాం గందా అనొచ్చి కూకుండా గలీజ సెయకుండా గమ్మున పండుకుని, తెల్లారకతలకే లెగిసిపోతా లెండి

వెంకా అయ్యో అసలు నువీ చలిలో యీ అరుగుమీద పడుకుంటే లోపల మాకు నిద్దరే పట్టదు చూస్తూ చూస్తూ.

వెంకట' అంతకన్న శిక్ష నాకింకోటి ఉండదు

పోలా మా గూడెంలో యిప్పుడుండే లేవఁకన్న యీ సలి ఒక లెక్కంటండీ మీ కెందుకు మీరెల్లి అయిగా పండుకోండి దొరా, దొంగలు గింగలు రానీకుండా నేనీడ కుక్కకావిలి కాస్తాగా.

వెంకా (మెల్లిగా) మాటారా వాడి ఎత్తూ! యివాళ వీడు మన కొంప ముంచాలే వున్నది కానా వోడ్పుకున యీ వూర్కుంచి పత్తాలేకుండా పోతే అప్పుడు మీరూ నేనూ వీధిలో కాపరం పెట్టొచ్చు

వెంకట. (మెల్లిగా) అంతపని జరిగినా జరగవచ్చు—

వెంకా (మెల్లిగా) తమ్మా గిద్దని యింకా నీళ్లు నములూరేం వాణ్ణి యీడ్చి అవతల పారెయకా - ఓరే పోలాయ్'

పోలా: ఏంటి దొరసానమ్మగారూ?

వెంకట. అఁ—ఏం లేదురా పోలాయ్. నిన్ను చూస్తే మా అవిడకు ఏంటో— యిదిగా ఉందట గానీ, కాస్తలటు ఎటూ పోవన్నా వెళ్ళి పడుకో - ఏం?

వెంకా తెలివి మండినట్టే ఉంది. యింతకీ యిదా మీర చేదీ—

పోలా: అదేంటి దొరగారూ తెల్లా నైసత్తే యీ పోలాయ్ తను కళ్లమూంగ

మసల్తాడు, రేత్తిరవంగానే మారిపోతానంటండి? నే నీడ కూకుంటే తమకు ఎటనో ఉందని అప్పుడే సెబుతే యిందాక నే ఎల్లి పొయ్యేవాణ్ణిగా?

[తనను చూసి ఉత్త పుణ్యానికి వెంకటప్పయ్య, వెంకాయమ్మలు బెదిరిపోయినారనుకుంటూ మెల్లిగా వీధిలోపడి చోటు కోసం వెతుక్కుంటూ గురవయ్య దుకాణం దగ్గిర కొస్తాడు పోలాయ్. గురవయ్య దుకాణం తలుపుకు అడ్డంగా మంచం వేసుకుని, పక్కనే అరుగుమీద సాధువు కూచుని పాడ్తున్న తత్వం వింటుంటాడు, నిద్రకలతలో గురవయ్య.]

సాధువు తత్వం :

ఈ జన్మమిక దుర్లభమురా
సహజన్మ సహకార సద్గురుని గనరా
......ఈజన్మ...

....
....
....
....

పోలా: దణ్ణమండి సాగుపుగోరూ.

సాధు: భగవదర్పితం. ఎవరు నాయనా?

పోలా: మాదీవూరేలెండి. యీడ కూసేపు కూకుంటా.

సాధు: భగవదేచ్ఛ హరి.

గురవ: ఎవరా వచ్చింది?

పోలా: నేను పోలాయ్‌నిగదండీ గురవయ్యగోరూ.

గుర: రాత్రివేళ ఏదో పనిమీద వచ్చినట్టున్నావే?

పోలా: అబ్బెబ్బెబ్బె. రేత్తిరి నాకేం పనుంటది సావాఁ? తత్వం యింటా కూసేపు కూకుందామనీ—

గుర: ఏందో? అర్ధరాత్రప్పుడు అంకమ్మ సివాలని నువు యిప్పుడు యిక్కడ కూచుంటా? ముందు లే అక్కణ్ణుంచీ?

పోలా: అదేంటి సావా? నేనేం జేశానండీ?

గుర: అసలు మీ ఏనాది ముఠాకు యింత రాత్రప్పుడు నా దుకాణందగ్గిర ఏం పనుందీ? ముందు నడు యిక్కణ్ణుంచీ?

సాధు: హరి.

పోలా: అదేంటండోయ్. తెల్లారింది మొదులూ మీ దుకాణంకాడ తిరుగుతుంటాను రేత్తిరికి రేత్తిరే మడిసిని మారిపోతానంటయ్యా యీడన్నా?

గుర: ఇదిగో యివన్నీ కాచి వడబోసినట్టు యీ గురవయ్యకు తెలుసునను కో— తెలిసిందా? పగలు పగలే రాత్రి రాత్రే. లే లే—

సాధు: భగవదేచ్ఛ. హరి.

[సాధువు మళ్ళీ తత్వం అందుకుంటాడు. పోలాయి మళ్ళీ కాళ్లీడ్చుకుంటూ ఏనాది గూడెం యివతల చెరువుపక్క మర్రిచెట్టు కింద కొచ్చి నుంచుని గూడెంవేపు చూస్తుంటే వెనుకనుంచి ఓ నల్లని విగ్రహం వొచ్చి పోలాయ్‌పక్కన నిలబడ్తుంది, పోలాయ్ గుండె లదిరేటట్టు].

పోలా: ఎవరు...నువు దెయ్యానివా?

విగ్ర: నేను నీకు దెయ్యానికిమల్లే అగుపిస్తుండానా? అవున్లే, నేను వొద్దుత్తే నే సాలనుకుంటున్నావు పాపం.

పోలా: ఆఁ. సీతాయ్?

సీతా: ఎవురయిందీ అగుపియటంలా?

పోలా: యాడికే నువు ఎల్లిందీ?

సీతా: యాడికో ఎట్టో కెల్లా.

పోలా: సిగపాయ ఊడదీసితంతా, పిచ్చి పిచ్చి ఏసిగాలేశావంటే. నా కొడనంటే నీయాటా?

సీతా: మా తన్నావులే మొగోడివి. నాకూ తెలుసు నీ ఏసం. తింటానికి తిండి లేదు, వుంటానికి యిల్లులేదు, ఏ ఆడదయ్యా నీతో కాపరం సేసేదీ? పొద్దస్తమానం నన్ను కని బెట్టుకున్కుంటావు గాని నీ కసలు మన కాపరం నిలబెట్టే ఆలోశ నుందా? రేత్రి గాలివానకు గుడిసె కప్పంతా లెగిసిపాయె తెల్లారి లెగిసి యాడికి బోయినావో ఏ యాలకు రాక బోతివి. ఆమైన సింతపల్లిలో మా పిన్నాం గారింటి కెల్లిపోయినా.

పోలా: పోయిందానివి మల్లీ ఎందుకొచ్చావ్? అవజాన ఏమారాజు నన్ను బతిమలాడుకుని, కూలిపనేదన్నా సేసి, నాలుగు డబ్బులు సంపాయించిగాని యింటికి రాగూడ్దనుకుని నేనుపోతే, సెప్పనన్నా సెప్పకండా వంటే లగెత్తుకెల్లేదీ? నువు యాడికిబొయ్యిందీ, ఏమయిందీ నాకెట్ట నే తెగిసేదీ? నీకు ఒల్లుబల్సిగందా అటువంటి పన్లు సేసేదీ? ఆ సూరయ మారాజు బొయితవ్విస్తుంటే ఓ రూపాయిడబ్బులు కళ్ళ చూసి, యిటయింటికి తిరిగొస్తే లగెత్తుకు బోతావంటే? నీకోసం వూరంతా దిమ్మ తిరిగితి నే.

సీతా: నిజంగానా? నాకు తెలవ లేదయ్యా.

పోలా: ఏండే నీకు తెల్సేదీ? యిదేమన్నా మొగుడూ పెళ్లాంయవ్వారమనుకుండావా, మరింకేదైనా అనుకుండావా?

సీతా: బుద్ధితక్కువ పనిసేశా. సంపలేసుకుంటుండా? మా పిన్నాంగారింటికి ఎల్లానేగాని, ఎల్లినప్పట్నుంచీ పిచ్చెత్తినట్టయి ఆమయిన యిగ సీకట్లో బడి లగెత్తుకొచ్చా. యిగ ఎప్పుడూ సెయను గా?

పోలా: నువు అగుపించకపోయేతల్లికి పానం ఎటోపోయిందనుకో. గూడెం పోను మొగం సెల్లక సీకట్లో యీ యీదుల్లో తిరుగుతుండా.

సీతా: నేనుత్త అక్కుపచ్చిని. బాగా తన్నాల్సిందే నన్ను.

పోలా: లేదులేయే బుల్లా. నిన్ను తన్నటానికి నా సెయి, కాలు రాకేం.

సీతా: నా కంతే సాలు. పదయ్యా తెల్లారేదాకా ఏ మారాజు అరుగుమీదకన్నా ఎల్లి పండుకుంతాం.

పోలా: ఆ, అంతా మారాజులే. యింతకుముంగలే ఆ ఎంకటప్పయ్యగారి అరుగు మీదా, గురవయ్య అరుగుమీదా అట్టకూకో బొయ్యానో లేదో నన్ను కుక్కను తరిమినట్టు బయిటికి తరిమారు. యీ మారాజులు మనకి ఎప్పుడేం జేస్తారో తెలవనన్నా తెలవదు. తెల్లా ర్లెగిసి మనల్ని ఎన్ని సార్లు సూసి ఎన్ని పన్లు సేయించుకున్నా, వుండట్టుండి ఆరికి మనం దొంగలకి మల్లే అగుపిస్తాం.

సీతా: ఎంతన్నాయం.

పోలా: మెల్లిగా అంటా వేంటే? ఎప్పటి కయినా యింతన్నాయం ఊరక నే పోదు.

సీతా: పదయ్యా, మన గూడానికేపోయి యాడన్నా యింతసోటు సేసుకుని పండుకుందాం.

పోలా: అంతే. మన గుడిసెలో నే యాడో ఓమూల నాలుగు తాటాకు లేసుకుని పండుకుందాం పద. యిదిగో బుల్లోవ్? నా బొడ్డో గిద్దెడు చనగపప్పూ, అర్ధణా బెల్లం వుండదే.

సీతా: నువు బలే మంచోడివయ్యా. పద దబ్బున ఎల్దాం.

[ఆలిండియా రేడియో ప్రసారితం]

★

కావలెను

నెలకు రు. 100/- ల జీతముపై ప్రతి చోటా బ్రాంచి రెప్రజెంటెటీవులు కావలెను. పెట్టుబడి అనవసరం. వివరములకు :
All India Representation & Commercial Services, Hathras U. P.

కుష్టు ★ బొల్లి

వగైరా మేహమచ్చలు, సెగ, సవాయి వ్యాధులకు గ్యారంటీ చికిత్స. క్యాటలాగు ఉచితము: సలహాకు జి. ఎ. రెడ్డి & కో. (రిజిష్టర్డు)
"భాస్కరాశ్రమము"
గోపాలపురం. తూర్పుగోదావరి.